



గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీ

వాగులు, వంకలే గతి

- పలు గ్రామాల్లో దళితులకు శ్మశానాలు కరువు - దాదాపు 70 గ్రామాల్లో ఇదే పరిస్థితి
- స్థలాలు కేటాయించేలా ప్రభుత్వ ఉత్తర్వులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఓ వైపు ఇప్పటికీ దళితులు వివక్షకు, అవమానాలకు గురవుతుంటే మరో వైపు చచ్చాకా పూడ్చడానికి ఆరడగుల స్థలం కూడా లేకుండా పోతోంది. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఈ దుస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 101 గ్రామాల్లో శ్మశానాలకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయి. దాదాపు 70 గ్రామాల్లో దళితులకు అసలు శ్మశానమే లేదు. 13 మండలాల్లోని 29 గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. దళితులను పూడ్చడానికి వంకలు, వాగులే దిక్కయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో చివరకు రోడ్డు వెంబడి, వరి మడుల గట్ల మధ్య పూడ్చాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలో భాగమైన కర్నూలు మండలంలో ఏకంగా 8 గ్రామాల్లో దళితులకు శ్మశానం లేదు. కర్నూలు మండలం గార్గేయపురంలో దళితుల మృతదేహాలను పూడ్చేందుకు స్థలం లేక వాగులో పూడుస్తున్నారు. భూపాల్ నగర్ (మిలిటరీ కాలనీ)లో వాగువట్ట వెంట, ఆర్‌కె దుద్యాల వంకలో, తులశాపురంలో చెరువుకట్టలో, ఎదురూరులో కెసి కెనాల్ వెంట మిట్టమీద, జి.సింగవరంలో ఏటిగడ్డకు, దేవమాడలో ఏటిగడ్డకు పూడుస్తారు. ఆదోని మండలం దిబ్బనకల్‌లో కొండల్లో, మంత్రాలయం మండలం ఓం నగర్‌లో వరి మడుల గట్ల మధ్య, కల్లూరు మండలం ఎ.గోకులపాడులో వంక పక్కన, రేమడూరులో హంద్రీ వెంట దళితులను ఖననం చేస్తున్నారు. కౌతాళం మండలం అగసలదిన్నె, లింగాలదిన్నెల్లో వంకలో, మదిరి 173లో దిబ్బ గుంతలలో, కరిణిలో కొండలో, ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో రోడ్డుకు ఇరువైపులా, కోటేకల్లులో కుంట పక్కన, గోనేగండ్ల మండలం ఎర్రబాడులో పొలాలకు వెళ్లే దారిలో, ఐరన్‌బండలో గాజులదిన్నె చెరువు భూమిలో పూడుస్తున్నారు. నందవరం మండలం మాచాపురంలో 150 దళిత కుటుంబాలు ఉండగా దళితులకు ఉన్న అర ఎకరా స్మశానం నిండిపోవడంలో వంక గడ్డన పూడుస్తున్నారు. వర్షం కురిస్తే సమాధులన్నీ కొట్టుకుపోతున్నాయి. నదికైరవాడిలో నది పక్కన, పూల చింతలో సొంత చేనులో, నందవరంలో వంక గడ్డన ఖననం చేస్తున్నారు. పెద్దకడబూరు మండలం మురవణి, చిన్న తుంబళం, బసలదొడ్డి, నాగలాపురం, నందవరం మండలం ఇబ్రహీంపురంలోను దళితులకు స్మశానం స్థలం లేదు. జిఒ 1235 ప్రకారం ప్రతి దళిత పేటకు రెండెకరాల స్థలం కేటాయించాలని, స్థలం లేకుంటే కొనుగోలు చేసి ఇవ్వాలని ఉంది. అయినా ఆ వైపుగా తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో దళితులకు స్మశానాలు కరువవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో స్మశానాలు ఉన్నా సరిపోవడం లేదు. ఆదోని మండలం గోనబావిలో 20 సెంట్లు, ఇస్వీలో 30 సెంట్ల స్థలం మాత్రమే ఉంది. మంత్రాలయం మండలం కల్లుదేవకుంటలో గ్రామం మొత్తానికి 70 సెంట్ల స్మశన స్థలం ఉంది. 55 దళిత కుటుంబాలు ఉండగా కేవలం 3 సెంట్లు మాత్రమే స్మశానం కోసం కేటాయించారు. ఓర్వకల్లు మండలం లొద్దిపల్లెలో 715 దళిత కుటుంబాలు ఉండగా రెండున్నర సెంట్లు మాత్రమే స్మశాన స్థలం ఉంది. కోసిగి మండలం చిన్న భూంపల్లిలో 180 దళిత కుటుంబాలకు కలిసి రెండు సెంట్ల స్థలం ఉంది. అది కూడా కొండల్లో ఉండటంతో పూడ్చడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్రామాల్లో దళిత స్మశావాటికలకు స్థలాలు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికైనా తక్షణమే స్థలాలు కేటాయించాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



తక్షణమే స్థలాన్ని కేటాయించాలి

ప్రత్యేక పోరాటం చేసి జిఒ1235ను సాధించుకున్నాం. దాని ప్రకారం ప్రతి దళిత పేటలో స్మశానం కోసం రెండెకరాల స్థలాన్ని కేటాయించాలి. స్థలం లేకుంటే కొని ఇవ్వాలి. కాని తహశీల్దార్లు ఎక్కడా ఆ పని చేయడం లేదు. దీంతో దళితులు స్మశానం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చివరకు రోడ్డు పక్కల, వరి చేను గట్ల మధ్య కూడా పూడాల్సిన దుస్థితి నెలకొంది. జిఒ 1235 ప్రకారం ప్రతి దళిత పేటకు రెండెకరాల స్థలాన్ని కేటాయించాలి. దానికి బదులు ప్రభుత్వం ఎకరా అయినా కేటాయించాలి అని జిఒ 35 జారీ చేసింది. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా ఎకరా అయినా తక్షణమే కేటాయించాలి. కబ్జాకు గురికాకుండా ప్రహరీగోడ నిర్మించాలి. బోరు, షెడ్డు వంటి మౌలిక వసతులు కల్పించాలి.

- ఎమ్‌డి ఆనంద్‌బాబు, కెవిపిఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి.

గడపగడపకు గ్రంథాలయ సేవలు

- లక్ష మందిని గ్రంథాలయ సభ్యులుగా చేర్పిస్తాం
- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్
- గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

గడపగడపకు గ్రంథాలయ సేవలు అందిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం నుంచి కోట్ల సర్కిల్, కొత్తపేట, జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టు మీదుగా వందలాది మంది విద్యార్థులు, మేధావులు, ప్రజలు, గ్రంథాలయ సిబ్బందితో కలిసి కర్నూలు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్ష మందిని గ్రంథాలయ సభ్యులుగా చేర్పించడమే లక్ష్యంగా గడపగడపకు గ్రంథాలయం పేరుతో గ్రంథాలయ చైతన్య ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రంథాలయ సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి విస్తరింపజేస్తామని వెల్లడించారు. ప్రతి కుటుంబం నుంచి, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ప్రజలు రూ.100 చెల్లించి గ్రంథాలయంలో శాశ్వత సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అవసరమైన అన్ని రకాల పుస్తకాలు జిల్లాలోని ప్రతి గ్రంథాలయంలోనూ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానం మేరకు గ్రంథాలయాలను ప్రజలకు మరింత ఉపయోగపడేలా, అధునాతన టెక్నాలజీతో డిజిటల్ గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం కొత్తకోట ప్రకాష్ రెడ్డికి, న్యాయవాదులు రవి గువేర, చంద్రుడు, సుబ్బయ్య తదితరులతో గ్రంథాలయ సభ్యత్వం చేర్పించారు. కొత్తకోట ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గంగాధర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కె.ప్రకాష్, మద్దిలేటి, సీనియర్ డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క, లైబ్రేరియన్లు రాఘవ రెడ్డి, గోవిందరెడ్డి, కృష్ణా రెడ్డి, బషీర్, బాషా, చంద్రమ్మ, నసీమా, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి ఒంటెడుదిన్నె విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మండలం ఒంటెడుదిన్నె గ్రామానికి చెందిన విద్యార్థిని నన్నూరు రాజేశ్వరి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. ఒంటెడుదిన్నె గ్రామానికి చెందిన నాగేశ్వరప్ప, జయమ్మ దంపతులది వ్యవసాయ నేపథ్య కుటుంబం. వీరి కుమార్తె నన్నూరు రాజేశ్వరి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యనభ్యసించారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఆరెకల్లులోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో చదివారు. ఇటీవలే విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 562 మార్కులు సాధించారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటిలో సీటు సాధించారు. ట్రిపుల్ ఐటిలో సీటు సాధించడంతో శుక్రవారం గ్రామస్తులు రాజేశ్వరిని అభినందించారు.

'కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధిలో మైలురాళ్లు'

రచనలకు ఆహ్వానం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా 165వ అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, విద్యావేత్తలు, విధాన రూపకర్తలు, పాత్రికేయులు, ప్రజల నుంచి కర్నూలు జిల్లా మేధావుల కన్సార్టియం ఆధ్వర్యంలో పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నామని సమన్వయకర్తలు ఆచార్య మానవ శక్తి పరిశోధన కేంద్రం సంస్థ వ్యవస్థాపక సభ్యులు ఎస్.మన్సూర్ రెహమాన్, గాడిచర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.చంద్రశేఖర కల్కూర పేర్కొన్నారు. ఈ పోటీలో కింది అంశాల పరిశోధన పత్రాలను సమర్పించాలని కోరారు. శుక్రవారం పలువురిని ఆహ్వానించారు. కర్నూలు జిల్లా చరిత్ర, సంస్కృతి, కర్నూలు జిల్లాలో స్వాతంత్ర్య ఉద్యమం, కర్నూలు జిల్లా రాజకీయ దృశ్యం, కర్నూలు జిల్లా ఆర్థిక వ్యవస్థ, కర్నూలు జిల్లా ప్రాంతాలు ప్రాముఖ్యత, కర్నూలు జిల్లాలో వ్యవసాయం , నీటిపారుదల, కర్నూలు జిల్లాలో విద్యాభివృద్ధి, కర్నూలు జిల్లాలో పర్యాటక రంగం, పవిత్ర స్థలాలు (దేవాలయాలు, దర్గాలు, చర్చిలు మొదలైనవి), కర్నూలు జిల్లాలో కళ – సాహిత్యం జాతరలు పండుగలు, కర్నూలు జిల్లాలో అటవీ, వన్యప్రాణులు, కర్నూలు జిల్లాలో మహిళా సాధికారత, కర్నూలు జిల్లాకు చెందిన ప్రముఖుల సంక్షిప్త విశేషాలు ప్రధాన అంశాలుగా ఉంటాయన్నారు. ఇతిహాసకాలం నుంచి నేటి వరకు కర్నూలు జిల్లా ప్రాభావాన్ని తెలిపి ఒక సమగ్ర సమాచార ఉపయుక్త గ్రంధాన్ని అందించే ఈ బృహత్కర కార్యక్రమంలో మేధావులందరూ భాగస్వామ్యం కావాలని, రచయితలు ఇతర సమాచారం కోసం 9441067984కు సంప్రదించాలని సంపాదకులు చంద్రశేఖర కల్కూర, ఆచార్య మన్సూర్ రెహమాన్ తెలపారు. ఈ పుస్తకానికి గౌరవ సంపాదకులుగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.మహ్మద్ ఇంతియాజ్ వ్యవహరిస్తారన్నారు.



మహ్మద్ ఇంతియాజ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నిర్వాహకులు

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం భాగస్వాములు కండి

- సిపిఎం నగర కమిటీ పాదయాత్రలో పి.నిర్మల

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని నరసింహారెడ్డినగర్‌లో కర్నూలు నగర, జిల్లా సమగ్ర అభివృద్ధి మహాపాదయాత్రలో భాగస్వాములు కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల ప్రజలను కోరారు. సిపిఎం కర్నూలు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రను పి.నిర్మల ప్రారంభించి మాట్లాడారు. ఈ పాదయాత్ర కు నగర కమిటీ సభ్యులు ఎస్ .మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు. నరసింహారెడ్డి నగర్, అశోక్ నగర్, శ్రీనగర్ కాలనీ, చైతన్య నగర్, నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, శ్రీకృష్ణ కాలనీ, లేబర్ కాలనీ, టీచర్స్ కాలనీ, అజముద్దీన్ నగర్, భగత్ సింగ్ నగర్ మీదుగా ఈ పాదయాత్ర కొనసాగింది. పి.నిర్మల, న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు మాట్లాడుతూ కర్నూలు నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో నగరపాలక సంస్థ వైఫల్యం చెందిందని అన్నారు. నరసింహారెడ్డి నగర్‌లో రెండేళ్ల కిందట కేసి కెనాల్ బండు పైన సీసీ రోడ్లు వేస్తామని ఇళ్లను మహిళల మరుగుదొడ్లను కూల్చివేసి నేటికీ పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. మరుగుదొడ్లు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ కాలువలలో సిల్ట్ పేరుకుపోయి చిన్న వర్షం వచ్చినా నరసింహారెడ్డినగర్ రైల్వే బ్రిడ్జి దగ్గర అశోక్ నగర్ నుండి భగత్ సింగ్ నగర్ వరకు ఉండే మెయిన్ రోడ్డులో డ్రెయినేజీ నీరు మొత్తం రోడ్లపై చేరుతుందని అన్నారు. అశోక్ నగర్ నుండి భగత్ సింగ్ నగర్ మీదుగా బాలాజీ నగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. 15 ఏళ్లుగా ఈ కాలనీలలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని అన్నారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వార్డులలో ఉన్న టీచర్స్ కాలనీ పార్క్‌ను పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. స్వచ్ఛ కర్నూలు, గ్రీన్ సిటీ అంటూ ప్రచారం చేసుకుంటున్నారు తప్ప స్వచ్ఛ కర్నూలుగా మార్చడం కోసం కృషి లేదని విమర్శించారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వెనకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం రూ.10వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయాలని, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నగర, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం ఈనెల 26 నుండి 31 వరకు ఆదోని నుండి కర్నూలు వరకు చేస్తున్న మహా పాదయాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. సిపిఎం న్యూ సిటీ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుధాకరప్ప, ఆర్.నరసింహులు, సిపిఎం నగర నాయకులు కె.అరుణ, జెఎమ్‌డి.ఉస్మాన్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్.హుస్సేన్ బాష, కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం.భాస్కర్, ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్ మాట్లాడారు. సిపిఎం నాయకులు ఎం.రాజశేఖర్, పిఎస్.సుజాత, టి.బాలలక్ష్మి. శాంతమ్మ, శంకరమ్మ, సావిత్రి, సి.శేషాద్రి, శ్రీనివాసులు, బి.గోపాల్, ప్రసాద్, గౌస్, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.



పాదయాత్రను ప్రారంభించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మల



రైతు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జి.రామకృష్ణ , తదితరులు

మహిళా రైతు కుటుంబానికి రూ.20 లక్షలు ఇవ్వాలి

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలం ఉప్పలపాడులో ఆత్మహత్య చేసుకున్న మహిళా రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆయనతోపాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న ,సిఐటియు మండల అధ్యక్షులు జి. శ్రీధర్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి మధుసూదన్ ,నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుధాకర్‌లు పరామర్శించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. వారు మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామంలోని మహిళా రైతు పింజరి అల్లిబీ (51) నాలుగు ఎకరాల సొంతపొలం, కౌలుకు 18 ఎకరాల ఎకరాకు రూ.10 నుండి 18 వేల పెట్టి వ్యవసాయం చేశారు. కొన్ని సంవత్సరాలుగా అతివృష్టి అనావష్టి వల్ల నకిలీ విత్తనాల వల్ల ధర సక్రమంగా రాక రూ.40 లక్షల అప్పు చేశారు. అప్పుకు రూ.20 లక్షల వడ్డీ అయిందని మొత్తం రూ.60 లక్షల దాక అప్పు అయ్యి తిరిగి చెల్లించలేక మనస్తాపం చెంది తమ పొలంలో ఉన్న వేప చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతును పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల గురించి గొప్పలు చెప్పుకోవడం కాకుండా చేతల్లో చూపించి స్వామినాథన్ సిఫారసుల నమోదు చేసి రైతు ఆత్మహత్యలు నివారించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. మహిళా రైతు కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అతి ధ్వనులను సృష్టించే హారన్, సైలెన్సర్ వాడొద్దు

1000 హారన్లను ధ్వంసం చేసిన ట్రాఫిక్ డిఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అతిగా ధ్వనులను సష్టించే హారన్లను, సైలెన్సర్లను వాహనాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని కర్నూలు ట్రాఫిక్ డిఎస్‌పి హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని ట్రాఫిక్ డిఎస్‌పి కార్యాలయం వద్ద భారీ ఎత్తున వాహనాలు నుంచి సేకరించిన హారన్లను, సైలెన్సర్లను రోడ్డురోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాన్ని తాను చేపట్టానన్నారు. కర్నూలు టౌన్‌లోని ప్యాసింజర్స్‌ను ఎక్కించుకొని వెళ్లే ఆటో డ్రైవర్లు వారి ఆటోలను హెవీ సౌండ్స్ వచ్చే హారన్స్ పెట్టుకొని ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న హారన్సును ఆటోలకు పెట్టుకుని నడుపుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ తరహాలో దాదాపు 1000 హారన్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ స్టూడెంట్స్ తమ వాహ నాలను ఎక్కువ సౌండ్ వచ్చే సైలెన్సర్ పెట్టుకొని కర్నూల్ టౌన్‌లో నడుపుతున్న 15 మోటార్ సైకిల్ వాహనాలను వాటి సైలెన్సర్లను కూడా తీయించి మోటర్ ట్రాన్స్‌పోర్టు వారు ఇచ్చిన పాత సైలెన్సర్స్ వేసి పంపామని చెప్పారు. ఇకపై ఇలాంటి హారన్స్ గాని, సైలెన్సర్లు గానీ పెట్టుకొని నడిపేటువంటి ఆటో డ్రైవర్లకు, వాహనదారులు స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీస్ వారికి దొరికితే కోర్టు ద్వారా చట్టపరమైన చర్య తీసుకుంటామని ట్రాఫిక్ డిఎస్‌పి తెలిపారు.



ఇ.తండ్రాపాడు సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఇ.తాండ్రపాడులో స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కర్నూలు మండల ఇఒఆర్‌డికి సిపిఎం మండల కార్యదర్శి ఉషేనయ్య, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకటరాముడు, గ్రామ సర్పంచి ఎస్.బాలాపీర వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కర్నూలు మండలం ఇ.తాండ్రపాడు గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో రోడ్లు వేశారని కాలువలు లేక మురుగు నీరు నిల్వ వుండటం వలన సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. వ్యాధులకు గురి కాకుండా డ్రైనేజీ కాలువలు నిర్మించి కాలనీ వాసులను ఆదుకోవాలన్నారు. ఎస్‌సి కాలనీలో, బిసి కాలనీలో మహిళల కోసం లెట్రిన్లు చాలా రోజుల క్రితము నిర్మించారని, అవి పాడై పోవడం వలన మహిళలు భహిర్భుమికి వెళ్ళే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇండ్లలో నిర్మించుకోవాలంటే ఇండ్లు చిన్నవిగా వుండటం వలన నిర్మించుకొలేని పరిస్థితిలో వున్నారన్నారు. ఇంకా గ్రామంలోని వివిధ సమస్యలను వివరించారు. పరిష్కరించకపోతే ఎంపిడిఒ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దేమాడ గ్రామంలోశ్మశాన సమస్య పరిస్కరించాలని, ఇతర సమస్యలనూ పట్టించుకోవాలిన డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు శ్రీరాములు, వెంకటేశ్వర్లు, గోపాల్, నాగాన్న, రామచంద్రుడు, మల్లికార్జున, రాముడు, మహిళలు పాల్గొన్నారు.



ఇఒ ఆర్‌డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నావంతు సాయం చేస్తా : డాక్టర్ శంకరశర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు బుధవార్ పేట ఆదరణ డే కేర్ సెంటర్‌లో వృద్ధులకు శుక్రవారం ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ దుప్పట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ మార్పుల వలన నిరుపేదలయిన వృద్ధుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటిని వేడి చేసి తాగినే ఆరోగ్య సమస్యలు రావన్నారు. రాబోతున్న చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని దుప్పట్లు అందిచామని తెలిపారు. వృద్ధులకు నావంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ముఖ్యంగా వృద్ధులను వారి పిల్లలు సక్రమంగా చూసుకోవడం లేదన్నారు. ఆదరణ డే కేర్ సెంటర్ నిర్వహిస్తున్న రంజిత్‌కుమార్‌ను ఆయన అభినందించారు. రంజిత్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ధనికులు ఉన్నారని పేదలకు సాయం చేయాలనే తపన ఉండదన్నారు. డాక్టర్ శంకరశర్మ ఎంతో ఉదారమైన మనస్సుతో మాలాంటి వారికి ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాఘవేంద్ర, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

పోలకల్‌లో ఫ్రైడే డ్రై డే

ప్రజాశక్తి- సిబెళగల్

సి బెళగల్ మండలం పోలకల్‌లో ఇఒఆర్‌డి సందీప్ శుక్రవారం ఫ్రై డే డ్రైడే పై అవగాహన చేపట్టారు. ప్రతి శుక్రవారం డిపిఒ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని తాగునిటీ పథకాలు, ఇళ్లలో తాగునీటీ కుండలు, గచ్చులు, వంటివి ఎప్పటికప్పుడు సుభ్ర పరచు కోవాలని అన్నారు. పారిశుధ్యంపై ఒకరికొకరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, స్వచ్ఛ కార్మికులు పాల్గొన్నారు.



క్రిష్ణగిరిలో రూ.10.77 కోట్ల పనులు

'ఉపాధి '16వ సామాజిక తనిఖీ లో డిఆర్‌డిఎ పిడి

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

ఉపాధి హామీ చట్టం పనులపై క్రిష్ణగిరి మండలంలో సోషల్ ఆడిట్ నిర్వహించామని డిఆర్‌డిఎ పిడి ఆమర్‌నాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్‌ఆర్‌పి, డిఆర్పిలు ప్రతి గ్రామంలో పర్యటించి ఉపాధి హామీ పనులకు సంబంధించి డిఆర్‌పిలు 2022ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి జనవరి 2023 వరకు తనిఖీచేశారు. కూలీలకు సంబంధించి రూ. 7.39 కోట్ల మెటీరియల్ పనులకు సంబంధించి రూ. 3.37 కోట్ల మండలం సంబంధించి మొత్తం రూ.10.77 కోట్ల ఖర్చు పెట్టామన్నారు. ఈ ఖర్చుకు సంబంధించి గత వారం నుండి ప్రతి పంచాయతీలో విచారణ చేసి మండలంలో సామాజిక తనిఖీ కార్యక్రమంలో కర్నూలు జిల్లా డిఆర్‌డిఎ పిడిఅమర్నాథ్ రెడ్డి, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ సిద్ధ లింగమూర్తి, అసిస్టెంట్ ప్రాజెక్టు పిడి లక్ష్మన్న, అంబుర్సు చంద్రశేఖర్ , ఫైనాన్స్ మేనేజర్ ఆదయ్య వారి ఆధ్వర్యంలో డిఆర్‌పిలు గ్రామాలలో అవకతవకలకు సంబంధించిచదివి వినిపించారు. చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని అందుకు సంబంధించి రికవరీ రూ.32,303 చేశామని పిడి అమర్నాథ్ రెడ్డితెలిపారు. ఎంపిడిఒ విశ్వ మోహన్, ఎపిఒలు సుగుర్ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి అమర్‌నాథ్‌రెడ్డి

ముఖ్యమంత్రిని కలిసిన సఫియా ఖాతూన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ముఖ్య మంత్రి వైఎస్. జగన్ మో హన్ రెడ్డిని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సఫియా ఖాతూన్ విజయ వాడలోని ముఖ్య మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ మేరకు కర్నూలులో పార్టీని బలోపేతం చేసేందుకు తమ వంతు సంపూర్ణంగా కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు.



జగనన్న పథకాలతో వంద శాతం సంతృప్తి

- ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి


ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న నారాయణ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల వల్ల అన్ని తరగతుల వారు కూడా వంద శాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. శుక్రవారం గుమ్మనూరు సచివాలయ కార్యాలయంలో గుమ్మనూరు సర్పంచి లక్ష్మీదేవి, కాజీపురం సర్పంచి రమాదేవి అధ్యక్షతన తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి సురేంద్ర ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. గ్రామ వాలంటీర్లు తమ పరిధిలో ఉన్న ఇళ్లకు వెళ్లి సమస్యలను తెలుసుకొని ఆ దరఖాస్తులకు అధికారుల ద్వారా పరిష్కారం చూపించిన ధ్రువీకరణ పత్రాలను మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, సర్పంచుల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేలా కృషి చేద్దామన్నారు. డిటి గుండాల నాయక్, పంచాయతీ కార్యదర్శి జయరాం నాయక్, విఆర్ఒ రంగన్న, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ భవ్య పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు : ఎంఇఒ

ప్రజాశక్తి - కోసిగి రూరల్


మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఇఒ

ఉపాధ్యాయులు విధుల పట్ల అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎంఇఒ నాగేశప్ప ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని చిర్తనకల్, కొట్టాల, సాతనూరు, తుంబిగనూరు, అగసనూరు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నాడు-నేడు పనులను పరిశీలించి, జగనన్న విద్యాకానుక అందరికీ అందిందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. జెవికె థంబ్ అథెంటికేషన్, విద్యార్థుల ఆన్‌లైన్ అడ్మిషన్లు, బడిబయట పిల్లలను, డ్రాపవుట్ పిల్లలను బడిలో చేర్పించడం వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం బోధించి, సిలబస్‌ను పూర్తి చేయాలని సూచించారు. సాతనూరు, తుంబిగనూరు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

'లిల్లీ'కి పెరుగుతున్న ఆదరణ

ప్రజాశక్తి - ఆదోని


రమేష్ యాదవ్‌ను అభినందిస్తున్న చిత్ర యూనిట్

ఆదోని కుర్రాడు రాజ్ వీర్ నటుడిగా నటించిన 'లిల్లీ' సినిమాకు రోజురోజుకు ప్రేక్షకుల్లో ఆదరణ పెరుగుతోంది. స్నేహం ప్రాముఖ్యత, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే సందేశంతో కూడిన ఈ సినిమా అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమాకు మద్దతు కోసం హీరో బృందం, చిత్ర యూనిట్ ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్‌ను కలిసి సినిమా పట్ల చర్చించుకున్నారు. ఈ సినిమాకు తమ పూర్తి మద్దతు, సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులకు ఒక షో మొత్తం 326 సీట్లు ఉచితంగా కేటాయించి సినిమా ప్రదర్శనకు సహకరించినట్లు రమేష్ యాదవ్ తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిన్నారులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా ప్రతి ఒక్కరూ చూడదగ్గదని రమేష్ యాదవ్ తెలిపారు. ఇంతకుముందు చిత్ర యూనిట్ సభ్యులు రమేష్ యాదవ్‌ను పూలమాలతో సన్మానించారు.

జిఒ 22ను రద్దు చేయాలి

- ప్రయివేట్ కళాశాలల యాజమాన్యం

ప్రజాశక్తి - దేవనకొండ


డిగ్రీ కళాశాలను బంద్ చేస్తున్న సిబ్బంది

రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కోర్సులకు ఖరారు చేసిన ఫీజులపై విడుదలైన జిఒ 22ను రద్దు చేయాలని స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ కోరారు. రాష్ట్రవ్యాప్త ప్రయివేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల నిరసనలో భాగంగా శుక్రవారం స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాలను బంద్ చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన నూతన ఫీజులతో కళాశాలను నడపలేమని తెలిపారు. అలాగే జిఒ 22ను ఎత్తివేసి ఫీజు విధానాలను పునః పరిశీలించాలని డిమాండ్ చేశారు.

పాలకుల నిర్లక్ష్యంతోనే వెనుకబాటు

- రాజకీయ, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - ఆలూరు


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం హాలహర్వి నాయకులు కృష్ణ


ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి, వెనుకబాటుకు పాలకుల నిర్లక్ష్యమే కారణమని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం జ్యోతిబసు భవన్‌లో ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిపై సిపిఎం ఆధ్వర్యంలో రాజకీయ, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ మాట్లాడుతూ... వేదవతి, నగరడోన రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని వామపక్షాలు ధర్నాలు, పాదయాత్రలు, ఆందోళనలు చేపడితే కేసులు బనాయించారని తెలిపారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాలు రిజర్వాయర్ నిర్మాణానికి అరకొర నిధులు మంజూరు చేసి కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. ఎంఆర్‌పిఎస్ తాలూకా నాయకులు కత్తి రామాంజనేయులు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఆలూరు మండలంలో ప్రభుత్వ జూనియర్, అంబేద్కర్ గురుకుల బాలుర గురుకులంలో బైపిసి, ఎంపిసి కోర్సులు ఏర్పాటు చేయాలని కోరారు. హోళగుంద ఎస్సీ హాస్టల్‌ను పునః ప్రారంభించాలన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది మాట్లాడుతూ... జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి నీరు అరకొరగా వస్తున్నా కర్ణాటకలో 'అప్పర్‌భద్ర' ప్రాజెక్టు పూర్తి చేస్తే ఈ ప్రాంత రైతులకు సాగునీరు, ప్రజల తాగునీటికి తీవ్ర ఇబ్బందులు తప్పవని తెలిపారు. నియోజకవర్గంలో దళితులపై దాడులను అరికట్టాలని కోరారు. సిపిఎం హాలహర్వి నాయకులు కృష్ణ మాట్లాడుతూ... మండలంలో బాపురం, చింతకుంట స్కీంలు ఉన్నా 10 నుంచి 15 రోజులకోసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో బిటి రోడ్లు, తెగిన బ్రిడ్జిలు వేయాలని కోరారు. పాలకులకు, అధికారులకు విన్నవించినా చలనం లేదన్నారు. రైతుసంఘం మండల కార్యదర్శి ఈరన్న మాట్లాడుతూ... రైతులకు పంట నష్టపరిహారం సక్రమంగా ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. పండిన అరకొర పంటలను జింకలు నాశనం చేస్తున్నాయని తెలిపారు. పాలకులు హామీలకే పరిమితమయ్యారని, ఆచరణలో ఏ ఒక్క హామీ నెరవేర్చడం లేదని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి షాకీర్ మాట్లాడుతూ... సాగు, తాగునీరు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఆలూరులో ప్రభుత్వ డిగ్రీ, ఐటిఐ, గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలకు, మేనేజ్‌మెంట్ మహిళ, బాలుర వసతి గృహాలకు స్థలాలు కేటాయించి భవనాలు నిర్మించాలని కోరారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే టిటిసి ట్రైనింగ్ సెంటర్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లాయని విమర్శించారు. కళాశాలలో ఆదనపు కోర్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఆలూరు మార్కెట్ యార్డులో మార్కెటింగ్ చేసేందుకు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ, జిల్లా అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదోని నుంచి కర్నూలు కలెక్టరేట్ 31 వరకు మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. నేటి నుంచి 22 వరకు వరకు గ్రామగ్రామాన జీపుజాతా నిర్వహించి రైతులను, ప్రజలను, యువతను చైతన్యం చేసి, మహా పాదయాత్రతో ప్రభుత్వం, పాలకుల మెడలు వంచి అభివృద్ధికి బాటలు వేసుకుందామని కోరారు. సిపిఎం హోళగుంద మండల నాయకులు వెంకటేశులు, తెలుగు యువత నాయకులు రాజశేఖర్, వ్యకాస చిప్పగిరి నాయకులు ఈరన్న, సిఐటియు నాయకులు శేఖర్, నాగరాజు, విఠల్, వీరేష్, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిమూర్తి పాల్గొన్నారు.

టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

- టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు గ్రామగ్రామాన పర్యటిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని సలకలకొండ, దిబ్బనకల్లు, అలసందగుత్తి గ్రామాల్లో ప్రర్యటించి నాయకులతో చర్చించారు. దీబనకల్లు గ్రామంలో సర్పంచి భర్త లక్ష్మన్న, టిడిపి నాయకులు సోమశేఖర్, సలకలకొండ గ్రామంలో టిడిపి నాయకులు ప్రతాప్, మాజీ సర్పంచి ఆంజనేయులు, అలసందగుత్తి గ్రామంలో మునెయ్య, ఉరుకుంద రెడ్డిని కలిసినట్లు వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్, సౌదీ రావుఫ్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అందరూ టిడిపి విజయం కోసం పని చేయాలని కోరారు. ప్రతి కార్యకర్తనూ కలిసి వారి బాగోగులు తెలుసుకొని అండగా ఉంటామన్నారు. త్వరలోనే పట్టణంలో కూడా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తామన్నారు. మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, టిడిపి నాయకులు ఇస్వీ షేక్షావలీ, నారాయణపురం షేక్షావలీ, మల్లేష్, శీరా, రాముడు, సలకలకొండ రామకృష్ణ, బద్రి స్వామి, అలసంద గుత్తి అంజి, పెద్దహరివాణం రమేష్ పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నాయకులు


తనిఖీ చేస్తున్న అధికారులు

విత్తన విక్రయాలు నిలిపివేత

ప్రజాశక్తి - నందవరం

నాగలదిన్నె, ఇబ్రహీంపురం గ్రామాల్లో సీడ్ స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించింది. నాగలదిన్నె గ్రామంలోని శివకిరణ్ దుకాణంలో మిరప, సజ్జలు, వరి, మొక్కజొన్న, పత్తి విత్తనాలకు సంబంధించి 10.0882 క్వింటాళ్లకు గాను రూ.3.67213 లక్షల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు. తగిన రిజిస్టర్ నిర్వహణ, బిల్లుల్లో రైతుల సంతకం తప్పనిసరి అని, లేదంటే చర్యలు తప్పవని డీలర్లకు హెచ్చరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, ఎఒ స్రవంతి, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

- ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి
- పిహెచ్‌సి ప్రారంభం

ప్రజాశక్తి - కౌతాళం

వ్యవసాయం, విద్య రంగాలతోపాటు వైద్య రంగానికి వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని బదినేహాలు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రూ.1.65 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించినట్లు తెలిపారు. గ్రామంలో 30 పడకల ఆస్పత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో, ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని నూతన భవనం నిర్మించినట్లు చెప్పారు. నియోజకవర్గంలోని కోసిగి మండలం కందుకూరు, మంత్రాలయం మండలం కాజాపురం, పెద్దకడుబూరు మండలం మురవని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ.2 కోట్ల చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. కౌతాళంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎప్పుడూ మర్చిపోరాదన్నారు. అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ, రోడ్ల సౌకర్యం కల్పించాలని స్థానిక నాయకులు లక్ష్మారెడ్డి, ఉప సర్పంచి ప్రసన్న గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్ తన దృష్టికి తెచ్చారని తెలిపారు. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గర్భిణులు, పేదలు ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాస్పత్రిలోనే వైద్యం అందేలా చూడాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎంపిపి అమ్రేష్, మండల నాయకులు దాట్ల కృష్ణంరాజు, లక్ష్మారెడ్డి, దేశాయి ప్రహ్లాద చారి, వీర సేనా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఏకం రెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్ రమేష్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ యోగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి


ఎంఇఒను సన్మానిస్తున్న వీరేష్

నాణ్యమైన విద్యనందించండి

- ఎంఇఒ సత్యనారాయణ

ప్రజాశక్తి - హోళగుంద

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతగా, ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని ఎంఇఒ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఎంఆర్‌సి భవనంలో మదర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కె.వీరేష్ మర్యాదపూర్వకంగా ఎంఇఒను కలిసి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, తదితర సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం పని చేసి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.


ఎస్ఐ రమేష్ బాబును సన్మానిస్తున్న నాయకులు

చిప్పగిరి ఎస్ఐగా రమేష్ బాబు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి ఎస్ఐగా కర్నూలు విఆర్ నుంచి వచ్చిన రమేష్‌బాబు శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మల్లికార్జున బదిలీల్లో భాగంగా బండి ఆత్మకూరుకు వెళ్లారు. ఎస్ఐ రమేష్ బాబు మాట్లాడుతూ... శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూసుకుంటామన్నారు. మండ లంలో అసాంఘిక కార్యకలాపాలను ఎవరు ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలపై స్టేషన్‌కు వచ్చే వారికి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానన్నారు.

ఎస్ఐని కలిసిన నాయకులు : బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రమేష్ బాబును చిప్పగిరి సర్పంచి గోవిందరాజులు, వైసిపి సీనియర్ నాయకులు ధర్మేంద్ర, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు. మహేష్ బాబు పాల్గొన్నారు.

డెంగీ మాసోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - దేవనకొండ+ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో శుక్రవారం ఉన్నత పాఠశాల విద్యార్థులతో సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, సర్పంచి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో డెంగీ నివారణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. 'దోమ పుట్టరాదు... దోమ కుట్టరాదు', పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి' అంటూ నినాదాలు చేశారు. తేరుబజారు వద్ద మానవ హారం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. పిహెచ్‌సి సూపర్‌వైజర్ ఈశ్వరయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి

- సచివాలయాల ఎదుట సిపిఎం ఆందోళన

ప్రజాశక్తి - ఆదోని

మండలంలోని పెద్దతుంబలం, పెద్దహరివాణం, బల్లేకల్, గణేకల్లు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. పెద్ద తుంబలంలో వెంకటేశులు, గనేకల్లు గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు బి.వీరారెడ్డి, డి.రామాంజనేయులు, బల్లేకల్ గ్రామంలో మండల కమిటీ సభ్యులు జె.రామాంజనేయులు, పెద్దహరివాణం గ్రామంలో మండల నాయకులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వెంకటేశులు మాట్లాడారు. ప్రధానంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఆ గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెద్దతుంబలం, బల్లేకల్లు గ్రామాల్లో వీధుల్లో ఇళ్ల మధ్య, ఇళ్ల మీద వెళ్లిన విద్యుత్ తీగలను, ట్రాన్స్‌ఫార్మర్లను మార్చాలని కోరారు. గణేకల్ గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లాలంటే రైల్వే ట్రాక్ దాటాలని, ఈ నేపథ్యంలో అనేక ప్రమాదాలు సంభవించాయని తెలిపారు. పెద్దతుంబలం, గణేకల్లు గ్రామాల్లో జగనన్న కాలనీలో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గణేకల్లు గ్రామంలో జగనన్న కాలనీకి వెళ్లే దగ్గర వాగు మీద రెండు బ్రిడ్జీల నిర్మాణం చేపట్టాలని కోరారు. 1వ అంగన్వాడీ కేంద్ర భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలని, పెద్దహరివాణం గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బాబునగర్‌లో సిసి రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని, పెద్దహరివాణం గ్రామంలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీళ్ల సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల నాయకులు హనుమంతు రెడ్డి, లక్ష్మన్న, పెద్దతుంబలం, గనేకల్లు, పెద్దహరివాణం గ్రామాల శాఖ కార్యదర్శులు ముత్తన్న, విరుపాక్షి పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)** మండలంలోని ఆయా సచివాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. కడదొడ్డి (కొత్త ఊరు), సాతనూరు గ్రామంలోని వాల్మీకి కాలనీలో, అగసనూరులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని నాయకులు కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, సిపిఎం మండల కన్వీనర్ రాముడు, నాయకులు వీరేష్ మాట్లాడారు. కడదొడ్డి గ్రామం కొత్త ఊళ్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో నీటి ట్యాంకులున్నా నీరు సరఫరా చేయడం లేదన్నారు. డ్రెయినేజీ, సిసి రోడ్లు కూడా లేవని తెలిపారు. సాతనూర్ గ్రామంలోని వాల్మీకి కాలనీలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలనీలో నీటి గుమ్మిలునాన తాగునీరు సరఫరా చేయడం లేదని చెప్పారు. రోడ్లు గుంతలమయం కావడంతో వర్షపు నీరు చేరి ప్రజలు తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. డ్రెయినేజీ కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోందని తెలిపారు. వీధిలైట్లు లేని చోట్ల వీధిలైట్లు వెలిగించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న గ్రీన్ అంబాసిడర్స్ వేతనాలు చెల్లించాలన్నారు. సాతనూరులో రైతులకు సాగునీటి స్కీం మంజూరు చేసి కనీసం 1000 ఎకరాలకు సాగునీరు అందించాలని కోరారు. మత్స్య కార్మికులకు మత్స్య భరోసా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇంజినీరింగ్ అసిస్టెంట్ వనిత, సర్వేయర్ నీలవేణికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు రామకోటి హనుమంతు, నాగేంద్ర, గ్రామస్తులు రామాంజి, జయన్న, గోవిందు, హనుమంతు, గంగయ్య, శివరాములు పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని కోటకొండ, కప్పట్రాళ్ల, తెర్నేకల్లు, కుంకనూరు, పొట్లపాడు గ్రామ సచివాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. సచివాలయ కార్యదర్శికి వినతిపత్రాలు అందజేశారు. సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, మండల నాయకులు సూరి సంజన, అశోక్, శ్రీనివాసులు మాట్లాడారు. మండలంలో తాగునీటి సమస్య ఉందని, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. సాగునీటికి ప్రధానమైన హంద్రీనీవా పంటకాలువ నిర్మాణం, కరివేముల, తెర్నేకల్ మధ్య హంద్రీనీవా కాలువ పెండింగ్ పనులు, హంద్రీనీవా కాలువ మొదటి దశ పనులు పూర్తి కాకపోవడంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా కాలువ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గుండ్లకొండ దగ్గర హంద్రీనీవాకు స్లూయిజ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈఏడాది పంటల బీమాలో పత్తి పంటకు బీమా రాకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. పత్తి పంటకు బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల లింకు రోడ్ల నిర్మాణం అధ్వానంగా ఉందని, లింక్ రోడ్లను పునర్నిర్మించాలని కోరారు. కోటకొండలో పిహెచ్‌సి ఏర్పాటు, పొట్లపాడు దగ్గర హంద్రీపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. టర్నింగ్ దగ్గర నుంచి కుంకనూరు వరకు పాత రోడ్డు పునర్నిర్మించాలని కోరారు. సిపిఎం నాయకులు యూసుఫ్ బాష, బజారి, గాజుల శ్రీనివాసులు, ఓంకార్, అనిల్, సుభాన్, మహబూబ్ బాషా, నాగరాజు, ఈరన్న, చంద్రశేఖర్, మహేంద్ర, శీను, గిడ్డయ్య, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.


ఆదోనిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


కోసిగిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


దేవనకొండలో వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

నీటిని శుద్ధి చేసి వదలండి

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని బాపురం స్కీం నుంచి వదిలే నీటిని శుద్ధి చేసి వదలాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిప్పగిరి లక్ష్మినారాయణ కోరారు. శుక్రవారం బాపురం స్కీంలో ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 50 ఏళ్ల క్రితం ఆలూరు నియోజకవర్గం ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆలూరు ప్రజల దాహార్తిని తీర్చడానికి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి బాపురం రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారన్నారు. 5 ఫిల్టర్ బెడ్ల ద్వారా 27 గ్రామాలకు నీటిన సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఫిల్టర్ బెడ్లను మరమ్మతులు చేయకుండా, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు కాంట్రాక్టర్లకు వదిలేసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ నీటిని తాగి గూళ్యం గ్రామస్తులు దాదాపు 50 మంది పక్షవాతం, వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు 5 ఫిల్టర్ బెడ్లను పట్టించుకోకపోవడంతో అధ్వాన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఆలూరు పట్టణానికి కేటాయించిన 3 ఫిల్టర్ బెడ్లలో ఒకటి కలుషితమైన నీరు, మరోదాంట్లో చెత్తాచెదారం వదిలేయడంతో ఫిల్టర్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాలని, తుంగభద్ర నీటిని ముందస్తుగా స్టోరేజ్ చేసుకోవాలని కోరారు. ఈ విషయం గురించి మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. గూళ్యం ఎల్లప్ప, గంగాధర్, టిడిపి, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.


బెడ్లను పరిశీలిస్తున్న లక్ష్మీనారాయణ

తాగునీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం...

- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆస్పరి

గ్రామాల్లో తాగునీరు సక్రమంగా అందించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, మండల నాయకులు బాలకృష్ణ, రంగస్వామి, రామాంజినేయులు మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని జొహరాపురం, శంకరబండ, హలిగేర, కారుమంచి గ్రామాల్లో సందర్శించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జొహరాపురం గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి వక్కరేనులోని ఒండు నీరు తాగుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. హంద్రీనీవా ద్వారా జొహరాపురంలో రిజర్వాయర్ నిర్మించి, ఆస్పరి మండలంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎన్నికల ముందు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ హామీఇచ్చారని తెలిపారు. నాలుగేళ్లు గడుస్తున్నా హామీ అమలుకు నోచుకోలేదన్నారు. మంత్రికి చిత్త శుద్ధి ఉంటే జొహరాపురంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో శంకరబండ, హాలిగేర, కారుమంచి గ్రామాల్లో నాగనాథనహల్లి నుంచి 15 రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతోందని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య, స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో విధులకు హాజరు కావడం లేదన్నారు. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయకపోవడం, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండిపోయి, దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. అధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పంచాయతీ సెక్రటరీలకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు మాణిక్యప్ప, రంగప్ప, నాగయ్య, నాయుడు, రంగస్వామి, శివ, దస్తగిరి, నరేంద్ర, సురేంద్ర, అంజినయ్య, బాలచంద్ర పాల్గొన్నారు.


పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు





పోలీస్ దర్బార్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

వాగులు వంకలే గతి

- పలు గ్రామాల్లో దళితులకు స్మశానాలు కరువు
- దాదాపు 70 గ్రామాల్లో ఇదే పరిస్థితి
- స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం ఉత్తర్వులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఓ వైపు ఇప్పటికీ దళితులు వివక్షకు, అవమానాలకు గురవుతుంటే మరో వైపు చచ్చాకా పూడ్చడానికి ఆరడగుల స్థలం కూడా లేకుండా పోతోంది. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఈ దుస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 101 గ్రామాల్లో స్మశానాలకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయి. దాదాపు 70 గ్రామాల్లో దళితులకు అసలు స్మశానమే లేదు. 13 మండలాల్లోని 29 గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. దళితులను పూడ్చడానికి వంకలు, వాగులే దిక్కయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో చివరకు రోడ్డు వెంబడి, వరి మడుల గట్ల మధ్య పూడ్చాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలో భాగమైన కర్నూలు మండలంలో ఏకంగా 8 గ్రామాల్లో దళితులకు స్మశానం లేదు. కర్నూలు మండలం గార్గేయపురంలో దళితుల మృతదేహాలను పూడ్చేందుకు స్థలం లేక వాగులో పూడుస్తున్నారు. భూపాల్ నగర్ (మిలిటరీ కాలనీ)లో వాగువట్ట వెంట, ఆర్కె దుద్యాల వంకలో, తులశాపురంలో చెరువుకట్టలో, ఎదురూరులో కెసి కెనాల్ వెంట మిట్టమీద, జి.సింగవరంలో ఏటిగడ్డకు, దేవమాడలో ఏటిగడ్డకు పూడుస్తారు. ఆదోని మండలం దిబ్బనకల్‌లో కొండల్లో, మంత్రాలయం మండలం ఓం నగర్‌లో వరి మడుల గట్ల మధ్య, కల్లూరు మండలం ఎ.గోకులపాడులో వంక పక్కన, రేమడూరులో హంద్రీ వెంట దళితులను ఖననం చేస్తున్నారు. కౌతాళం మండలం అగసలదిన్నె, లింగాలదిన్నెల్లో వంకలో, మదిరి 173లో దిబ్బ గుంతలలో, కరిణిలో కొండలో, ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో రోడ్డుకు ఇరువైపులా, కోటేకల్లులో కుంట పక్కన, గోనేగండ్ల మండలం ఎర్రబాడులో పొలాలకు వెళ్లే దారిలో, ఐరన్‌బండలో గాజులదిన్నె చెరువు భూమిలో పూడుస్తున్నారు. నందవరం మండలం మాచాపురంలో 150 దళిత కుటుంబాలు ఉండగా దళితులకు ఉన్న అర ఎకరా స్మశానం నిండిపోవడంలో వంక గడ్డన పూడుస్తున్నారు. వర్షం కురిస్తే సమాధులన్నీ కొట్టుకుపోతున్నాయి. నదికైరవాడిలో నది పక్కన, పూల చింతలో సొంత చేనులో, నందవరంలో వంక గడ్డన ఖననం చేస్తున్నారు. పెద్దకడబూరు మండలం మురవణి, చిన్న తుంబళం, బసలదొడ్డి, నాగలాపురం, నందవరం మండలం ఇబ్రహీంపురంలోను దళితులకు స్మశానం స్థలం లేదు. జిఒ 1235 ప్రకారం ప్రతి దళిత పేటకు రెండెకరాల స్థలం కేటాయించాలని, స్థలం లేకుంటే కొనుగోలు చేసి ఇవ్వాలని ఉంది. అయినా ఆ వైపుగా తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో దళితులకు స్మశానాలు కరువవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో స్మశానాలు ఉన్నా సరిపోవడం లేదు. ఆదోని మండలం గోనబావిలో 20 సెంట్లు, ఇస్విలో 30 సెంట్ల స్థలం మాత్రమే ఉంది. మంత్రాలయం మండలం కల్లుదేవకుంటలో గ్రామం మొత్తానికి 70 సెంట్ల స్మశన స్థలం ఉంది. 55 దళిత కుటుంబాలు ఉండగా కేవలం 3 సెంట్లు మాత్రమే స్మశానం కోసం కేటాయించారు. ఓర్వకల్లు మండలం లొద్దిపల్లెలో 715 దళిత కుటుంబాలు ఉండగా రెండున్నర సెంట్లు మాత్రమే స్మశాన స్థలం ఉంది. కోసిగి మండలం చిన్న భూంపల్లిలో 180 దళిత కుటుంబాలకు కలిసి రెండు సెంట్ల స్థలం ఉంది. అది కూడా కొండల్లో ఉండటంతో పూడ్చడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్రామాల్లో దళిత స్మశానవాటికలకు స్థలాలు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికైనా తక్షణమే స్థలాలు కేటాయించాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రధాన్యత

- జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలీసు సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధ్యనత ఇస్తామని జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలతో మొదటి సారిగా ఏర్పాటు చేసిన పోలీసు దర్బార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సాయుధ పోలీసు బలగాలు సమస్యలను తెలియ జేస్తే త్వరగా పరిస్కరిస్తామని అన్నారు. ఏఆర్ సిబ్బందికి అందరికీ మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అందరికీ పరీక్షలు చేయను న్నట్లు తెలిపారు. పికెట్ డ్యూటిలు, ప్రముఖుల బందో బస్తు, తదితర విధులు మరింత సమర్థవంతంగా నివహించాలని తెలిపారు. అందరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ జి .వెంకట రాముడు ,ఏ.ఆర్ డీస్పీ రంగముణి , రిజర్వు ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆర్ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పి అడ్మిన్ జి.వెంకట రాముడు, ఎస్పీ సీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్రంలో గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం రావాలని ఆశయముతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు పోతున్నారని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం సుండిపెంటలో సచివాలయము-2లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సచివాలయం నందు 591 మంది అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకోగా 100 శాతం పూర్తిచేసినందుకు ప్రశంసిస్తున్నానన్నారు. సుండి పెంటలో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల గృహాలకు ఎలాంటి డోకలేదని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ఇప్పించానని, శ్రీశైలం దేవస్థానంలో కార్మికులకు ఉచిత బస్సు, ఔటర్ రింగ్ రోడ్డు దేవస్థానంలో పనిచేస్తున్న వివిధ కార్మికులకు వచ్చే నెల నుండి జీతాలు పెంచే విధంగా చర్చిస్తామన్నారు. సుండి పెంట కాలనీలో కరెంటు మీటర్లు కూడా కలెక్టర్ తో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కాలనీ సమస్యలపై ఐఎఫ్టుయు జిల్లా అధ్యక్షుడు ఆశీర్వాదం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ రాజేంద్ర సింగ్, ఎంపీడీవో మోహన్ కుమార్, కార్యదర్శి బాలు నాయక్, స్థానిక వైసీపీ నాయకులు వట్టి వెంకట రెడ్డి, భరతరెడ్డి,ఎంఎ. రజాక్, రఫీ,గుండయ్య యాదవ్, ప్రవీణ్ తేజ, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

రుద్రవరం : మండలంలోని పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ దేవదానం అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్ల కోసం ప్రజలు గ్రామ సచివాలయాల చుట్టూ తిరగరాదన్న మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం కుల, ఆదాయ, జనన , మరణ తదితర సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ ప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఉపాధి ఏపీవో ప్రతాప్, వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ, పిఆర్ ఏఈ వెంకటరాముడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్ ఎంపిటీసీ పంచాయతీ కార్యదర్శులు, ఆదిలక్ష్మి, శిరీష, వీఆర్వో నీలకంఠ, ఎంపిటీసీ, కోనేటి వసంత,వైయస్సార్ నాయకులు తిరుపతి రెడ్డి, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నంజావుల: మండలంలోని లింగం దిన్నె గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్పెషల్ అధికారి వెంకట శివ, తాసిల్దార్ మల్లికార్జున రావు, ఎంపీడీవో నాగ కుమార్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉచితంగా 11 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో సర్పంచి అన్యం దేవి, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** స్థానిక మారుతి నగర్ 9వ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్, మున్సిపల్ మేనేజర్ మంజునాథ గౌడ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు గా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ లాలు మోహన్, రవి శంకర్ ప్రసాద్‌లు పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, ముచ్చుమర్రి బాష, బొల్లెద్దుల ఏసన్న, ఆర్.ఐ శ్యామలాదేవి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ లు, ప్రజలు పాల్గొన్నారు.


రుద్రవరం : ధృవపత్రాలను అందజేస్తున్న దృశ్యం


నందికొట్కూరు : ధృవపత్రాలను అందజేస్తున్న దృశ్యం

బాలిక కిడ్నాప్ కలకలం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రామంలో బాలిక కిడ్నాప్ విఫలయత్నం కలకలం రేపింది. వివరాలకు వెళ్తే ఎర్రగుంట్ల గ్రామంలోని కంబన్న శివయ్య, కళావతి కూతురు పూజిత స్థానిక గాయత్రి స్కూల్లో నాలుగో తరగతి చదువుతోంది. శుక్రవారం ఉదయం 9 గంటలకు స్కూలుకు బయలుదేరినప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి మాస్కులు ధరించి పూజితను కిడ్నాప్ చేసి వాళ్ళ సొంత ఇంటిపైన తాళ్లతో మెడకు, చేతులకు, కాళ్లకు కట్టి మిద్దె పైన ఉంచారు. ఇంటి ముందర వాళ్ళ నాన్నమ్మ బాలిక అరుపులు విని ఇంటి పైకి ఎక్కి చూడగా పాపను తాళ్లతో బంధించిన మనవరాలు చూసి ఇరుగు పొరుగు వాళ్లకు సమాచారం ఇచ్చింది. తండ్రి శివయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం బనగానపల్లె పట్టణం నుండి పలుకూరు వరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర బనగానపల్లె పట్టణంలో ప్రారంభమై పలుకూరు వరకు మోటార్ సైకిల్ తో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలుకూరు గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాయల్టీలు లేకుండా చేస్తామని వైసిపి హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత రాయల్టీ పెంచి మైనింగ్ వ్యాపారుల నడ్డి విరిచారని తెలిపారు. జిఎన్ఎస్-ఎస్ కాలువ వల్ల ఈ ప్రాంత రైతుల భూగర్భ జలాలు పెరిగేవని కమిషన్ల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్కుర్తి పడి జిఎన్ఎస్ఎస్ కాల్వకు లైనింగ్ వేయడం వల్ల భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. మాజీ మంత్రులు ఎన్ఎండి ఫరూక్, ఏరాసు ప్రతాపరెడ్డి లు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని విమర్శించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసే బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మండ్ర శివానందరెడ్డి, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి, మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి , టిడిపి వాణిజ్యవిభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టిడిపి మండల అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి చల్లా మద్దిలేటి, వల్లపు శంకర్ ,పెద్దరాజు పాలెం భూషన్న, బొబ్బల గోపాల్ రెడ్డి ఎర్రగుడి భాస్కర్ రెడ్డి, కష్టా నాయక్ రాయలసీమ సలాం అన్వర్ సహాయం అల్తాఫ్ హుస్సేన్ టిప్ టాప్ కలాం పాతపాడు, కాపులపల్లె సర్పంచులు బెడదల మహేశ్వరరెడ్డి, తులసి రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళేశ్వర రెడ్డి, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



ఈ క్రాప్ చేస్తేనే ప్రభుత్వ పథకాలు : ఎడి

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రతి రైతు తను సాగు చేసుకుంటున్నా పంటలను ఈక్రాప్ బుకింగ్ చేయిస్తేనే ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని వ్యవసాయ శాఖ సహాయ సంచకులు రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా సంఘం, ఆర్బికే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలను సాగు చేసుకుంటేనే అధిక దిగుబడులు వస్తాయన్నారు. అవశేషాలు దెబ్బతినే క్రిమి సంహారక మందులను వాడకుండా ప్రకృతి సిద్ధమైన కషాయాలు వాడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొలాల యజమానుల వద్ద కౌలుకు తీసుకునే రైతులు ఆర్ బి కే ల ద్వారా, జగనన్న సురక్ష కార్యక్రమంలో కౌలు కార్డులకు దరఖాస్తులు చేసుకొని పొందవచ్చు అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో 8 వేల మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈనెల 31 నాటికి ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అనంతరం మండల పశు వైద్యాధి కారి సాయిబాబా పశు బీమా, పశుగ్రాససాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో రంగనేతాజీ,ఏఈఓ మంజుల, సలహా మండలి సభ్యులు, విఏఏలు, విహెచ్ఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పాములపాడు టిడిపి కన్వీనర్‌గా జి రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు



పాములపాడు మండల టిడిపి కన్వీనర్‌గా జి రవీంద్రనాథ్ రెడ్డి నియమించిన్నట్లు టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల టిడిపి నాయకులు రవీంద్రనాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కొలిమిగుండ్ల ఇంచార్జీ ఎంఇఒగా రాజయ్య



కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా రాజయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

ఆశ వర్కర్స్‌పై వేధింపులు ఆపాలి

- 18న ధర్నా : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆశ వర్కర్స్‌తో సంబంధం లేని పనులు చేయించరాదని ఆన్లైన్ వర్క్‌ల పేరుతో జరుగుతున్న వేధింపులు బెదిరింపులు ఆపాలని ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమణకుమారి, జిల్లా నాయకురాలు షమీమ్, నాగలక్ష్మి, శిరోమనమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేయని సెల్ ఫోన్లతో ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని, నాణ్యమైన సెల్ ఫోను 4జి సిమ్ ఇవ్వాలని వారు డిఎంహెచ్ఓను కోరారు. 14 రకాల యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని వాటి నుంచే పని చేయాలని 26 రికార్డులు రాయాలని ప్రభుత్వం హుకుం జారీ చేయడం సరైంది కాదన్నారు. సెల్ఫోన్ పనిచేయకపోతే చేతి నుండి డబ్బులు పెట్టుకుని సెల్ఫోన్ కొనుగోలు చేసిపని చేయాలని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డులు కూడా సొంత డబ్బులతో కొనుగోలు చేయాలని లేకుంటే వేతనాలు కట్ చేస్తామని ఉద్యోగం నుండి తొలగిస్తామని అధికారులు బెదిరింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వ సెలవులు, మెడికల్స్ లీవులు వెంటనే అమలు చేయాలి, పీహెచ్సీలకు పిలిపించిన ప్రతి సందర్భంలోనూ టీఏడీఏలు ఇవ్వాలి, ఆశ వర్కర్స్‌కు రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలి, సంబంధం లేని పనులు చేయించరాదని, తదితర సమస్యలపై ఈనెల 18వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఆశ వర్కర్ల అందరూ పాల్గొనే జయప్రదం చేయాలని వారు కోరారు.


డిఎంహెచ్ఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శంకర్‌గోస్పాడు మండలంలోని జూలేపల్లే గ్రామంలో నిర్మించిన నూతన సచివాలయం, నాలుగు సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం అర్బన్ హెల్త్ సెంటర్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా సిసి రోడ్లను, డ్రైనేజీలను నిర్మిస్తున్నారని అన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే గంగుల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకాలోని ఆరు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే నాని కార్యాలయంలో కేకు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల నాని ఇంటి నుండి నాని యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే హైదరాబాద్‌లో ఉండడంతో ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ నజీర్, వైకాపా నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, బద్రి భాస్కర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, ఆళ్లగడ్డ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు ఆర్. శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎవరికి ఎటువంటి కష్టం వచ్చిన తన కష్టంగా భావించి తక్షణమే సమస్యలు పరిష్కరిస్తూ నియోజక వర్గ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి ఎమ్మెల్యే నాని అని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరి ఎన్నో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ లీగల్ సెల్ కార్యదర్శి రామిరెడ్డి, సభ్యులు విజయ్, షాహినా బేగం, సునంద, తేజ, మోష, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాగలమర్రి : ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో అభిమానులు జరుపుకున్నారు. చాగలమర్రి పట్టణంలో ఎంపిపి వీరభద్రుడు,వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. రాంపల్లి, గొడిగనూరు, ముత్యాలపాడు గ్రామంలో స్కూల్ విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలను సీనియర్ పార్టీ నాయకులు గొడెగనూరు ఎంపీటీసీ పత్తి నారాయణ, సర్పంచ్ సంజీవరాయుడు, నాయకులు సంజీవ రాయుడు ముత్యాలపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్, ఎంపీటీసీ వరికుటి వెంకటరాముడు సంబరాలు చేసుకున్నారు. రాంపల్లె గ్రామంలో పార్టీ నాయకులు తోపుల నరసింహుడు, పెద్దన్న, మాజీ సర్పంచ్ మేకల రఘురామయ్య, మేకల రామకృష్ణ, మేకల రమేష్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబబ్ వలి, ఫక్రుద్దీన్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటున్న నేతలు


కేక్ కట్ చేస్తున్న న్యాయవాది శ్రీనాథ్ రెడ్డి


చాగలమర్రి లో కేక్ కట్ చేస్తున్న ఎంపిపి,వైసిపి నాయకులు

చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలకు బీసీకి ఆహ్వానం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, ఆయన సతీమణి బీసీ ఇందిరాలకు ఆలయ ఈవో రామానుజన్ ఆహ్వాన పత్రికలను అందజేశారు. శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నివాసంలో ఈ నెల 17 తేదీ తేదీన జరగనున్న చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని బీసీ జనార్దన్ రెడ్డి దంపతులను ఆలయ ఈవో రామానుజన్ మర్యాదపూర్వకంగా కలిసి జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.


చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాల హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే బీసీని ఆహ్వానిస్తున్న ఈవో రామానుజన్


ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఘనంగా ఎమ్మెల్యే గంగుల పుట్టినరోజు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని ఆలమూరు గ్రామంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజ వర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. సమస్యలు పరిష్క రిస్తూ ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే నాని నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జెసిఎస్ మండల కన్వీనర్ పాణ్యం నాగేష్, వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, దేవాలయ కమిటీ చైర్మన్ శూలం ప్రభాకర్, మాజీ సర్పంచ్ జయరాముడు, నాయకులు సుబ్బారావు, ఆన్సర్, హుస్సేన్, రహీం, ఫోజు బాష, రాజా, సుంకన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరుపేదలు రైతులుగా మారారు

ప్రజాశక్తి - పగిడ్యాల

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయంతో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీలు రైతులుగా మారారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, వైసిపి నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సగినేల రమణ అన్నారు. శుక్రవారం వైసిపి ఆధ్వర్యంలో పగిడ్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల తో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైయస్సా ర్సీపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్, వైయస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. అసైన్డ్ భూములను ఎస్సీ ఎస్టీ బీసీల నిరుపేదలకు ఇచ్చి క్రయవిక్రయాలకు తో సంపూర్ణ హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. 54 వేల ఎకరాలు అసైన్డ్ భూములను ఎస్సీ ఎస్టీ బీసీలు 66 వేల మంది రైతులుగా మారారని వారన్నారు. రాబోయే రోజుల్లో 1500 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని వారన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో స్మశాన వాటిక లేని ఎస్సీ ఎస్టీ బీసీల కు దాదాపు 1700 గ్రామాలకు 1100 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి పూర్తిస్థాయిలో నెరవేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎర్రం వెంకటరెడ్డి, జయప్రకాష్, డాక్టర్ వనజ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, మాట్లాడుతున్న వైసిపి నాయకులు


హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈవో

మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.35.33 లక్షలు

ప్రజాశక్తి - మహానంది

శ్రీ మహానంది పుణ్యక్షేత్రంలోని ఉభయ దేవాలయముల హుండీ లెక్కింపు ప్రక్రియ ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రంలోని అభిషేక మండపంలో శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ మాట్లాడుతూ ఉభయ దేవాలయముల హుండీ లెక్కింపు ద్వారా 35 రోజులకు గాను రూ.35 లక్షల 33 వేల 915 రూపాయలు ఆదాయం వచ్చినట్లుగా తెలిపారు. ఈ మొత్తంలో ఉభయ దేవాలయాల హుండీల ద్వారా 34 లక్షల 59 వేల 114 రూపాయలు, అన్నదానం హుండీ ద్వారా 50వేల 954 రూపాయలు గోశాల హుండీ ద్వారా, 23 వేల ఎనిమిది వందల నలభై ఏడు రూపాయలు మొత్తం కలిపి 35 లక్షల 33వేల 915 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. వీటితోపాటు యూఎస్ఏ 1డాలర్ 4, యూఎస్ఏ 20 డాలర్ రెండు, సౌదీ డాలర్ 1 హుండీ లలో వచ్చినట్లుగా ఇఒ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా భక్తులు, పాల్గొన్నారు.


ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

సున్నిపెంటలో మండల స్థాయిలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి జరుగు క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.20,116, రెండవ బహుమతి రూ.10,116తో పాటు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ బహుమతులు అందజేయను న్నారు. ఈ క్రికెట్ పోటీలు శ్రీశైలం, సున్ని పెంటతో పాటు తెలంగాణ పరిధిలోని దోమల పెంట జట్లు తలపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అధ్యక్షులు మక్బుల్ బాష, కిషోర్, అన్నా వేణుగోపాల్, మల్లారెడ్డి,మల్లికార్జున, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటు డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ తాలూకాలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు శుక్రవారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ పిలుపుమేరకు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఫీజుల తగ్గింపు నిరసనగా తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ హరినాథరావుకు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా అనంత డిగ్రీ కళాశాల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 22 కు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు నిర్ణయించిన తక్కువ ఫీజులతో యాజమాన్యం, సిబ్బంది బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారయ న్నారు. అతి తక్కువ ఫీజులతో కళాశాలలను నిర్వహించడం సాధ్యం కాదని, ప్రతి ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బంది ఉపాధి కోల్పోతారన్నారు. మా విన్నపాన్ని మన్నించి ప్రభుత్వం ఫీజులు పెంచాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కె వి సుబ్బారెడ్డి కళాశాల డైరెక్టర్ భూమా శ్రీనివాసరెడ్డి, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, నరసాపురం రవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, బోధన, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో .. నంద్యాల కలెక్టరేట్ : నంద్యాలలో ప్రైవేటు కాలేజీలు చేపట్టిన బంద్ కార్యక్రమం విజయవంతమైందిని రాయలసీమ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ సెక్రటరీ వై నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని అన్ని ప్రైవేటు కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్లు పాల్గొనడం జరిగిందిని తెలిపారు. అనంతరం ఫీజులు పెంచాలని కలెక్టర్‌కి రాయలసీమ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సెక్రటరీ వై నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందజేశారు. నంద్యాల జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వినతి పత్రాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ, నేషనల్ డిగ్రీ కాలేజీ, కీర్తి డిగ్రీ కాలేజీ, విజ్ఞాన్ డిగ్రీ కాలేజీ, సాధన డిగ్రీ కాలేజ్, ఎస్వీపై రెడ్డి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, చైర్మన్, లెక్చరర్లు పాల్గొన్నారు.


వినతి పత్రాన్ని అందజేస్తున్న డిగ్రీ కళాశాల యాజమాన్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నియోజకవర్గంలోనికి నిరుద్యోగులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. జాబ్ మేళాకు 15 రకాల కంపెనీలు పాల్గొనగా 580 యువతీ, యువకులు పాల్గొనగా 225 మందికి యువతి, యువకులు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాప రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సునీత పాల్గొన్నారు.

ధర్మవరం సుబ్బారెడ్డి అవగాహనతో మాట్లాడాలి

ప్రజాశక్తి - బేతంచర్ల

మండల అభివృద్ధి విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండి మాట్లాడాలని ధర్మవరం సుబ్బారెడ్డిని ముస్లిం మైనార్టీ జిల్లా అకాడమీ సభ్యులు ఎస్ మూర్తు జావలి అన్నారు. శుక్రవారం నాడు వైఎస్సార్సీ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మూర్తి జావలి, సత్తార్ మాట్లాడుతూ బేతంచర్ల పట్టణంలో శేషారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి శేషారెడ్డి హై స్కూల్ శేషారెడ్డి పశు వైద్యశాల వంటి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో అభివృద్ధి కార్యకలాపాలు చేసి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారని, ఇది చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ డోన్ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి షాదికానకు శేషారెడ్డి పేరు పెట్టుకుంటే తప్పేంటి అని ప్రశ్నించారు. సాధికారకు శేషారెడ్డి పేరు ఎవరి ప్రోత్సాహంతో పెట్టుకున్నది కాదని ముస్లిం మైనార్టీ సభ్యులందరూ కలిసి తీసుకున్న నిర్ణయం అని వారన్నారు. గతంలో ఆయిల్ స్కామ్ విషయం జరిగిందని అందులో మూర్తి జావలి ప్రముఖుడని ధర్మవరం సుబ్బారెడ్డి చెప్పడం సరైనది కాదని అదే నిజమని సాక్షాదారాలు చూపిస్తే ధర్మవరం సుబ్బారెడ్డి చెప్పిన పని ఏదైనా వినయంగా చేయడానికి సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఏది ఏమైనా టిడిపి నాయకులు నిజాలు తెలుసుకొని మాట్లాడడం మంచిదని వారన్నారు. ఈ సమావేశంలో నజీర్, అహ్మద్, పిట్టల సుభాన్, సలీం, ముస్తఫా, సాదిక్ హుస్సేన్, ఆజాం షఫీ ,అహ్మద్ హుసేన్, సముదాని బాష, నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ అకాడమిక్ సభ్యులు మూర్తి జావలి


మాట్లాడుతున్న ఏడి

రైతులకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆత్మకూరు ఏడి ఆంజనేయ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. పంటలపై రైతులకు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి వ్యవసాయ సంబంధ పథకాల గురించి వ్యవసాయ సలహా మండలి సభ్యులకు వివరించారు. మండలంలో ఎక్కడైనా అనుమతి లేకుండా విత్తనాలు,ఎరువులు అమ్మకాలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేద్దాం

ప్రజాశక్తి - బేతంచర్ల

నాయకులు కార్యకర్తలు అనే వ్యత్యాసం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేద్దామని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య అన్నారు. శుక్రవారం బేతంచెర్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పట్టణ కార్యదర్శి షేక్షావలి ఆధ్వర్యంలో వారు మాట్లాడారు. మండలంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మాన్ని అన్ని విధాలుగా విజయవంతం చేసిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు అరుణ్, ఫయాజ్, రవీంద్ర నాయక్, రూబేన్, మేకల నాగరాజు, గూటం శివ నంద్యాల మధు జాకీర్ ,కౌన్సిలర్ రామ్ గోపాల్, టైలర్ రాముడు, రమేష్ రెడ్డి, శ్రీనివాస గౌడ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్రంలో పేదల జీవితాలకు భరోసావారి కుటుంబాల్లో ఆనందం వెల్లువిరియాలనే ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నకు కాటసాని రామిరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మండలం పరిధిలోని నాగిశెట్టిపల్లె, బి ఉప్పలూరు, బి తాడిపత్రి ఎ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలకు మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి ఉప్పులూరు సర్పంచ్ ఈశ్వరయ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి పేరంసత్యనారాయణ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మొలక రాజారెడ్డి, నందిపాడు సర్పంచ్ గురువిరెడ్డి యాపర్ల వెంకటేశ్వరరెడ్డి, పి కిట్టయ్య ,సర్పంచ్ కంబగిరి స్వామి, పెద్ద వింతల వెంకటేశ్వర రెడ్డి, సత్తి గారి రామిరెడ్డి తుమ్మలపెంట మల్లేశ్వర్ రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, నీలం సంజీవ్ కుమార్ రెడ్డి, తాసిల్దార్ ధోని ఆల్ ఫ్రెండ్, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యూసీ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే,జిల్లా పరిషత్ చైర్మన్



గాజులపల్లి రైల్వే గేటు మరమ్మతులు

ప్రజాశక్తి - మహానంది

మండల పరిధిలోని ఆర్ఎస్ గాజులపల్లి రైల్వే గేట్ మరమ్మతుల పనులు జరుగుతున్న కారణంగా రెండు రోజులపాటు బోయలకుంట్ల మెట్ట నుండి మహానంది పుణ్యక్షేత్రానికి రాకపోకలు నిలిపివేయ నున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. శుక్రవారం రైల్వే అధికారులు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రైల్వే గేటు మరమ్మతులు జరుగుతున్న కారణంగా మహానంది రోడ్డు ను మూసివే యనున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు ఈ విషయాన్ని గమని ంచి రైల్వే అధికారులకు సహకరించాలని కోరారు.



సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజాశక్తి – చాగలమర్రి

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేయాలని గ్రామ సచివాలయ అధికారులను, గ్రామ వాలంటీర్లను చాగలమర్రి జడ్పిటిసి లక్ష్మీదేవి, వైయస్సార్ కాంగ్రెస్ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు సూచించారు. శుక్రవారం వారు మండలంలోని చింతలచెరువు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి ప్రజా సమస్యలపై సిబ్బందితో చర్చించారు. శనివారం నుండి సచివాలయంలో ప్రారంభమయ్యే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం సచివాల యంలో ఎమ్మెల్యే గంగుల నాని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు బచ్చు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర రెడ్డి, గణపతి రెడ్డి, ఎద్దుల లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బత్తల నాగరాజు, నాగ మునిరెడ్డి , బాల మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కేక్ కోస్తున్న జడ్పిటిసి లక్ష్మీదేవి

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని గోరుమానుకొండ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ప్రిన్సిపల్ గంగుల నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మోడల్ స్కూల్,కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఎంపీసీ 17 ఖాళీలు, బైపిసి మూడు ఖాళీలు, ఎంఇసి 34 ఖాళీలు, సీఈసీ 30 ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు శనివారం నుంచి మోడల్ స్కూల్లో సంప్రదించి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తు చేసుకో వాలని తెలియజేశారు. రెండవ దఫా కౌన్సిలింగ్‌లో భాగంగా విద్యార్థులు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఇంటర్మీడి యట్లో అడ్మిషన్ అయిన ఆడపిల్లలకు హాస్టల్ వసతి లేదని, ఇప్పటికే హాస్టల్ పూర్తిగా నిండిపోయిందన్నారు. వివరాలకు మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

మెస్ చార్జీలు పెంచాలి : ఎఐటియుసి

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

జగనన్న గోరుముద్ద కార్మికుల సంక్షేమానికి మెస్ చార్జీలు పెంచాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షులు డి బాలకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం బనగానపల్లె మండలంలోని గ్రామాల్లో వారు పర్యటించి మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెస్ చార్జీలు పెంచకుండా, పెరిగిన నిత్యవసర వస్తువులు పరిగణంలోనికి తీసుకోకుండా జగనన్న గోరుముద్ద పతకము అమలు చేయాలని ఒత్తిడి చేస్తూ వారిని మానసిక ఆందోళన గురి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు జరీనా మాబునిస, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి - బనగానపల్లె

దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో డెంగ్యూ మాసోత్సవాల సందర్భంగా డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శివ శంకరుడు మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా ఫ్రై డే డ్రై డే పాటించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అయమ్మ, స్టాఫ్ నర్స్ శివకుమార్,లాబ్ టెక్నీషియన్ హసీనా, ఏఎన్ఎమ్ లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య అధికారులు

మహాశక్తి వాహనాల లాంచింగ్‌లో మాజీ మంత్రి అఖిల ప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ


విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన మహాశక్తి వాహనాల లాంచింగ్ కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం మహాశక్తి కార్యక్రమం ఉద్దేశ్యం అని అఖిల ప్రియ పేర్కొన్నారు. శనివారం నుంచి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. కోట్ల సుజాతమ్మ, కౌన్సిలర్ పసల భారతి తదితరులు పాల్గొన్నారు.


వాహనాల లాంచింగ్ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడుతో మాజీ మంత్రి అఖిలప్రియ

జగనన్న గృహం ప్రారంభం

ప్రజాశక్తి – చాగలమర్రి

చాగలమర్రిలోని కులూరు రస్తాలో జగనన్న లేఔట్లలో ఖాజా హుస్సేన్ అనే లబ్ధిదారుడు నిర్మించుకున్న జగనన్న గృహాన్ని వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుడు ప్రభుత్వ ఆర్థిక సాయంతో చక్కగా ఇంటిని నిర్మించుకుని సొంత ఇంటి కల నెరవేర్చుకున్నాడని అభినందించారు. చాగలమర్రిలోని జగనన్న గృహ లబ్ధిదారులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జగనన్న లేఔట్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు జిగ్గి గారి ఇబ్రహీం, ఎంపీటీసీ ఫయాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా జాబీర్, వార్డు సభ్యులు ముల్లా బ్రాందీన్, పెయింటర్ షరీఫ్, నాయకులు కృష్ణం పల్లె మాబు, ఖాదర్బాషా, లడ్డు బాష , అబ్దుల్లా, మాలి బాష , ఫ్రూట్ షేక్షా తదితరులు పాల్గొన్నారు.


గృహాన్ని ప్రారంభిస్తున్న షేక్ బాబూలాల్

త్రిపుల్ ఐటీకి శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - గడివేముల



మండలంలోని గని గ్రామానికి చెందిన ఎం. వెంకటాద్రి ట్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం. రామేశ్వరరావు తెలిపారు. ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ఎం. రామేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు. పదవ తరగతిలో అధిక మార్కులు సాధించి మన టాపర్గా నిలిచాడని పాఠశాల కస్పాండెంట్ తెలిపారు.

వికలాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - సంజామల

వికలాంగులకు రూ.6000 పింఛన్ ఇవ్వాలని నంద్యాల జిల్లా వికలాంగుల ఉపాధ్యక్షులు దేవరాజు డిమాండ్ చేశారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ.6000 పెన్షన్, పది లక్షల వరకు రుణాలు, ఏడాదికి ఆరు సిలిండర్లు, ఉచిత బస్సు పాస్ సౌకర్యం, రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

అసంపూర్తిగా నాడు నేడు పనులు

ప్రజాశక్తి - పాణ్యం

నాడు నేడు పనులు అసంపూర్తిగా ఉన్నాయని ప్రజాసంఘాల నాయకులు ప్రతాప్,వెంకటాద్రి, తదితరులు అన్నారు. శుక్రవారం వారు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో దాదాపు 40 శాతం మందికి అమ్మఒడి నగదు జమకాలేదని అన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు తాగు నీటి కోసం రోడ్లు పట్టుకొని తిరుగుతూ వుండటం బాధాకరమని అన్నారు. టెన్త్ విద్యార్థులకు బెంచీలు లేక కింద కూర్చుంటున్నారని, ఇదేనా నాడు నేడు అంటే అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.


ప్రజా సంఘాల నాయకులతో విద్యార్థులు

జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలి

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ అన్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని, విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలని ప్యాపిలి సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేద విద్యార్థుల కడుపులు కొట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేయడం దుర్మార్గపు చర్య అన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా ఇవ్వకుండా వాటి పైన ధరలు నియమి ంచి ప్రభుత్వానికి డబ్బులను చెల్లించి విద్యార్థులను తీసుకోవాలని నిర్ణయించడం విద్యార్థుల పట్ల ప్రభుత్వం ఏ విధంగా ఉంది అనేది తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ సూర్య, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, వంశి వరప్రసాద్, శివ కేశవ, పెద్ద బంగారప్ప, శివ ప్రసాద్, నబి రసూల్ పాల్గొన్నారు.



సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి


కలెక్షన్ సెంటర్లను సందర్శించిన అధికారులు

ప్రజాశక్తి -ప్యాపిలి

సబ్సిడీని రైతులను సద్వినియోగం చేసుకోవాలని సూక్ష్మ నీటి పారుదల శాఖ అధికారి పీడీ ఉమాదేవి, జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నపోదిల్ల, జలదుర్గం గ్రామలలో సూక్ష్మ నీటి పారుదల శాఖ అధికారి పిడి డి. ఉమాదేవి, జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, డోన్ మండల ఉద్యాన అధికారి కళ్యాణి కలెక్షన్ సెంటర్లను సందర్శించారు. ఉద్యాన పంటలను గ్రేడింగ్ చేసేందుకు ఏర్పాటు చేసిన గ్రేడింగ్ టేబుల్, ట్రైలు (ప్లాస్టిక్ క్రియేట్స్), ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్ తదితర వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, చిన్నపోదిల్లా సర్పంచ్ రామచంద్ర రెడ్డి, ఎఫ్‌పిఓ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రైతులు, జలదుర్గం సర్పంచ్ దస్తగిరి , మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, జమాల్ బాషా, సెక్రెటరి పుల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-డోన్

విద్యార్థినీలకు మెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డోన్ పట్టణ సమీపంలోని గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని డోన్ ఎంపీపీ కమలాపురం రేగటి రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఎం.శ్రీని వాసులు, ఎంఈఓ ప్రభాకర్‌లు కలిసి పరిశీలించారు. గురుకుల పాఠశాల లో మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు భోజన వసతి అందిస్తున్నారా లేదా అని విద్యార్థినీలతో అడిగి తెలుసుకున్నారు. తదితర అంశములపై గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి